# అఖిల భారత వ్యాస రచన కార్యక్రమం 2010

UN Information Centre
New Delhi

## యువతకు ఆహ్వానం

ఈ సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ యువత సంవత్సరంగా పరిగణిస్తున్నారు. ఈ సందర్భంగా **శ్రీ రామ చంద్ర మిషన్** భారత – భూటాన్ దేశాల్లోని ఐక్యరాజ్య సమితి సమాచార కేంద్ర భాగస్వామ్యంతో **అఖిల భారత వ్యాసరచన-2010** కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. మీకు అంకితమైన సంవత్సరంలో, యువజనులైన మిమ్మల్ని ఈ క్రింది శీర్షికలపై మీ భావాలనూ, మీ ఆలోచనలను వ్యక్తం చేయటానికి ముందుకు రావాలని ఆహ్వానిస్తున్నాం. మీ ఆత్మావలోకానికి, స్వయంగా మీరే మీ విలువ తెలుసుకోటానికి వీలు కల్పించేలా రూపొందించబడిన ఈ ప్రక్రియ ఒక విశిష్టమైన సదవకాశం.

## శీర్షికలు

**అఖిల భారత వ్యాస రచన కార్యక్రమం-2010** విషయం **"వికాసానికి కావలసిన అవకాశాలతో నిండిన సమయమూ, దానికి తగిన కృషి చేసే సమయమూ, యవ్వనమే."**

**విభాగం-1** (ఆరు నుండి తొమ్మిది తరగతుల వరకు): **సౌశీల్యం జీవితాన్ని సంరక్షిస్తుంది.** (పదముల పరిమితి: 750)

**ఆలోచింపదగ్గ అంశాలు:-**

- పి.బి. ఫిట్స్ వాటర్ ఒకసారి ఇలా అన్నారు:- "శీలం అంటే మనిషి తానింతవరకూ చేసుకున్న ఎంపికల మొత్తం ఫలితమే" అని. మరి సరైన ఎంపిక చేసుకోవాలంటే ఖచ్చితమైన మార్గం ఏది?
- జీవితంలో యవ్వనదశ తప్పు-ఒప్పులు తెలుసుకునే విచక్షణా జ్ఞానానికి అడ్డుపడే ప్రలోభాలతో నిండి ఉండే సమయం, వాటి దాడి నుండి తమను తాము రక్షించుకోటానికి యువత తమ చుట్టూ నిర్మించుకోవలసిన గోడయే సౌశీల్యత.

**విభాగం-2** (పది నుండి పన్నెండు తరగతుల వరకు): **స్వేచ్ఛ అంటే విచ్చలవిడితనానికి అనుమతి కాదు, స్వీయ వికాసానికి యేది సరైనదో దానిని ఎంపిక చేసుకోగలిగే వివేకమే స్వేచ్ఛ.** (పదముల పరిమితి: 1000)

**ఆలోచింపదగ్గ అంశాలు:-**

- స్వేచ్ఛ అనే పదం తరచుగా అపార్థం చేసుకోబడి అది తరాల మధ్య స్పర్థలకు ప్రధాన కారణమైంది. యువత తమ ఇచ్ఛానుసారం నడచుకోవటం ద్వారా మార్పును ప్రతిపాదిస్తున్నట్లు అనిపిస్తుంది. తరచు ఈ విధంగా నియంత్రణ మరియు మార్గదర్శకత్వం యొక్క ప్రాధాన్యతను నిర్లక్ష్యం చేస్తున్నట్లు అనిపిస్తుంది.
- స్వేచ్ఛను బాధ్యతతో సంబంధం లేనిదిగా పరిగణించవచ్చునా? మరి తన పట్ల తనకు ఉండవలసిన బాధ్యత దృష్ట్యా స్వేచ్ఛ అంటే నిజమైన అర్థం ఏమిటి?

**విభాగం-3** (అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్): **అత్యాశ** (Ambition) నుండి **ఆశయం** (Aspiration) వైపుకు, **ఆర్జన** (Acquiring) నుండి **ఆదర్శవంతం** (Becoming) వైపుకు. (పదాల పరిమితి: 1000)

**ఆలోచింపదగ్గ అంశాలు:-**

- అంతకంతకు భౌతికవాదపరంగా మారుతున్న ఈ ప్రపంచంలో ఆర్జించటమే ప్రబల ధ్యేయంగా ఉన్న అత్యాశను కొత్త ఆదర్శంగా అభివర్ణిస్తున్నారు. 'విజయం' సాధించటానికి ఖచ్చితంగా అవసరమయ్యే పరికరంగా నిర్దేశిస్తున్నారు. ఇది 'ఆశయం' అనే సుగుణాన్ని మన యువత మనస్సులో నుండి ఎప్పుడో చెరిపివేసింది.
- స్వాభావికంగా ఆశయం లక్ష్యసాధన కొరకు సూక్ష్మతరమైన దృఢసంకల్పంతో కూడి ఉంటుంది. అది కేవలం విజయాన్నే కాక, పరిపూర్ణతను సాధించే ప్రయత్నాన్ని ప్రతిపాదిస్తుంది.
- స్వీయ వికాసం అనేది ఆత్మకున్న అవసరం. ఈ నేపథ్యంలో అత్యాశ, ఆశయాలను పరస్పర వైరుధ్యమైన వాటిగా పరిగణించవచ్చునా? మానవ స్ఫూర్తిని సరిగ్గా, నిజంగా నిర్వచించేది ఈ రెంటిలో ఏది?

## గుర్తింపు

జాతీయ, ప్రాంతీయ పాఠశాల – స్థాయి బహుమతుల ప్రదానం జరుగుతుంది.

## నియమాలు, మార్గదర్శకత్వాలు

- ఆగస్టు 31, 2010లోగా విద్యాసంస్థలలో పాల్గొనాలనుకునే అందరు విద్యార్థులూ తమ వ్యాసాలను పాఠశాల అధికారులకు సమర్పించాలి. పాఠశాల అధికారులు ప్రతి విభాగం నుండి ఐదు ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి శ్రీ రామ చంద్ర మిషన్ ప్రతినిధికి సెప్టెంబర్ 20, 2010లోగా అందచేయాలి. దానితో పాటు పాల్గొన్న వారి అందరి పట్టికను జతపరచాలి.
- అన్ని వ్యాసాలు A4 సైజ్ కాగితాలపై నలుపు లేదా నీలి రంగు సిరాతో మాత్రమే వ్రాయాలి. వాటిపై మార్కులు వేయరాదు. విద్యార్థులు ఎటువంటి చిత్రాలను గీయరాదు.
- శీర్షికల అధ్యయనానికి, పరిశోధనకు విద్యార్థులను ప్రోత్సహిస్తూ అనుమతించడమైనది. సమర్పించిన అన్ని పత్రాలు విద్యార్థుల స్వంత రచనలు అయి ఉండాలి. తమ వ్యాసంలో వాడిన కొటేషన్లనూ, సంప్రదించిన విషయాలనూ తగిన విధంగా సూచించాలి.

www.sahajmarg.org

INTERNATIONAL YEAR OF YOUTH
AUGUST 2010-2011
OUR YEAR OUR VOICE